క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: మడికొండలో ఈనెల 2న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ డీఈ సాంబరెడ్డి తెలిపారు. మడికొండ ఇండస్ట్రియల్ ఏరియాలో ఉదయం 7.30గంటల నుంచి 11.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గౌడ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా వెంకటేశ్వర్ గౌడ్



హన్మకొండ: తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా జనగాం వెంకటేశ్వర్ గౌడ్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావు గౌడ్ తెలిపారు. కొన్నేళ్లుగా గీత కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తూ, సంఘం కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న హనుమకొండ వడ్డేపల్లికి చెందిన వెంకటేశ్వర్ గౌడ్‌ను రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు. కాగా, తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు వెంకటేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

గౌడ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా పద్మ

ఖిలా వరంగల్: తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా శంభునిపేట ప్రాంతానికి చెందిన 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ నియమితులయ్యారు. ఈమేరకు హైదరాబాద్‌లో జరిగిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆమెకు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు.

కుమార్‌కు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగం పరిశోధకుడు రాగుల కుమార్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. న్యూమరికల్ మెథడ్స్ ఫర్ ఏ క్లాస్ ఆఫ్ సింగులర్లీ పట్టర్బ్డ్ డిఫరెన్సియల్ డిఫరెన్స్ ఈక్వేషన్స్ అనే అంశంపై అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీబీఎస్ఎల్ సౌజన్య పర్యవేక్షణలో సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు.

బాధిత కుటుంబానికి సాయం

హసన్‌పర్తి: ఫైనాన్స్ కంపెనీ వేధింపులకు తాళలేక ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పలివేల్పులకు చెందిన సల్లా రాజా అంకూస్ కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో పోతరబోయిన లోకేష్, ఎండీ.ఖాదర్‌బాబా, కొడారి నరేష్, అల్వాల రాజా, కొమురయ్య, సల్ల సుమన్, చిర్ర శ్రవణ్, సాంబయ్య, పైడి పాల్గొన్నారు.

కణితి తొలగింపు

హన్మకొండ చౌరస్తా: ఓ మహిళ కడుపులో నుంచి 5 సెంటీమీటర్ల కణితిని హనుమకొండలోని ముత్యం కిడ్నీ సెంటర్‌లో అధునాతన పద్ధతిలో శనివారం తొలగించారు. విజయవంతంగా ఆపరేషన్ చేసిన వైద్యులు బచ్చు చందుకృష్ణ, మన్నెం శ్రీనాథ్‌రెడ్డి, అనస్థీషియా కృష్ణ బృందం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరానికి చెందిన 25 ఏళ్ల మహిళ సంతానలేమితో బాధపడుతోంది. సదరు మహిళకు ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించగా ఎడమ కిడ్నీలో 5 సెంటీమీటర్ల కణితి ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. దాన్ని తొలగించేందుకు పార్శియల్ నెఫ్రెక్టమీ అని పిలువబడే ప్రక్రియ ద్వారా 25 నిమిషాల పాటు కిడ్నీకి రక్త ప్రసరణను తాత్కాలికంగా నిలిపివేసి కణితిని తొలగించారు.

డాక్టర్ అజిత్‌కు షైనింగ్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డు



హసన్‌పర్తి: లయన్స్ జిల్లా లీడర్‌షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ అజిత్‌కుమార్‌ను షైనింగ్ స్టార్ ఎక్సలెన్స్ అవార్డుతో సన్మానించారు. జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు, మల్టిపుల్ చైర్మన్ విద్యాసాగర్ చేతుల మీదుగా డాక్టర్ అజిత్‌కుమార్ అవార్డు అందుకున్నారు.

త్వరలో యువజన కాంగ్రెస్ కమిటీల నియామకం

వరంగల్: వరంగల్ తూర్పు యువజన కాంగ్రెస్ కమిటీల నియామకాలు త్వరలో పూర్తి చేస్తామని వరంగల్ తూర్పు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ తెలిపారు. ఓసిటీ మైదానంలో శనివారం జరిగిన సమావేశంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రేపల్లె శ్రీనాథ్ మాట్లాడుతూ యువకులకు న్యాయం జరగాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాలన్నా వరంగల్ తూర్పులో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. ఆ దిశగా ప్రతీఒక్కరు కృషి చేయాలని కోరారు. సమావేశంలో వరంగల్ తూర్పు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కమల్, సాయి, సన్నీ, లోకేష్, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు అభినందనీయం



వైద్యులను సన్మానిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు రమేష్‌బాబు, తదితరులు



హన్మకొండ: వైద్యులను సన్మానిస్తున్న అనితారెడ్డి, ఆశ్రమ నిర్వాహకురాలు సుచరిత



కాజీపేట రైల్వే ఆస్పత్రిలో..

ఖిలా వరంగల్: వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రాణపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే వైద్యులు.. దేవుడితో సమానమని, వారి సేవలు అమోఘమని రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు మామిడాల రమేష్ బాబు కొనియాడారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో ఉత్తమ వైద్యులు డాక్టర్స్ విద్యాసాగర్, కస్తూరి ప్రమీల, హరిరమాదేవి, రాఘవేంద్ర ప్రదీప్, శ్రేయ గౌరి, గజ్జాల సందీప్, శివ సృజన, సీపీ తోట ధరహాసను శనివారం సన్మానించారు. రోటరీ క్లబ్ ఆఫ్ కార్యదర్శి మన్‌మోహన్ రెడ్డి, కోశాధికారి విజయ్‌కుమార్, సుధాకర్, రవీందర్, కుమార్ స్వామి, రాజగోపాల్, రాజయ్య, నాగరాజు, వెంకన్న, కనకయ్య, వేణుగోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్పందన ఆశ్రమంలో డాక్టర్ల దినోత్సవం

హన్మకొండ: హనుమకొండ సర్క్యూట్‌రోడ్డులోని స్పందన మానసిక మానసిన వికలాంగులు, అంధుల ఆశ్రమంలో డాక్టర్స్ డేను జరుపుకున్నారు.



హసన్‌పర్తి: వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో..

పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ లక్ష్మపతి, డాక్టర్ ప్రజ్ఞను అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కరుకాల అనితారెడ్డి, స్పందన ఆశ్రమ నిర్వాహకురాలు సుచరితను శనివారం సన్మానించారు.

రైల్వే ఆస్పత్రిలో వైద్యులకు సన్మానం

కాజీపేట రూరల్: డాక్టర్స్ డేను పురస్కరించుకొని కాజీపేట రైల్వే ఆస్పత్రిలో రైల్వే వైద్యులు ఐ.నిరంజన్‌రావు, హరిబాబు, నరేందర్, ధీరజ్‌కుమార్, యాకూబ్‌ను రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, రైల్వే ఎస్సీ, ఎస్టీ నాయకులు, రిటైర్డ్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు, కాజీపేట వాసవి క్లబ్ సభ్యులు శనివారం సన్మానించారు. కార్యక్రమంలో రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, నాయిని సదానందం, గిరిమిట్ల రాజేశ్వర్, జానీ, రైల్వే ఎస్సీ, ఎస్టీ నాయకుడు కె.రవీందర్, రైల్వే పెన్షనర్స్ సంఘం నాయకులు సీహెచ్.కొమ్మాలు, ఈశ్వర్‌కుమార్, చంద్రయ్య, నర్సయ్య, యాదగిరి, భూపాల్, రాజన్‌బాబు, తిరుపతి పాల్గొన్నారు.

భగవంతుడి ప్రతిరూపమే వైద్యుడు

హసన్‌పర్తి: వైద్యుడు.. భగవంతుడి ప్రతిరూపమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్‌రావు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని హసన్‌పర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అతి తక్కువ ఫీజుతో వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రశంసించారు.అనంతరం వైద్యులు సత్యనారాయణ, అజిత్, శంకర్, రమణాచారి, శేఖర్‌ను సన్మానించారు.

ఫార్మసీ కళాశాలకు పుస్తకాల వితరణ



వీసీకి పుస్తకాలను అందజేస్తున్న సుందర్‌రావు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల పూర్వ విద్యార్థి, అమెరికా సంయుక్త రాష్ట్రాల కాలిఫోర్నియా మెడికల్ సైన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కే.చంద్రశేఖర్ (47) ఇటీవల అనారోగ్య సమస్యలతో హైదరాబాద్‌లో మరణించారు. చంద్రశేఖర్‌కు సంబంధించిన వ్యక్తిగత పుస్తకాల్లో కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలకు 116, ఫార్మసీకి సంబంధించిన వివిధ సబ్జెక్టులు, మరో 80 విలువైన అంతర్జాతీయ ఫార్మసీ జర్నల్స్‌ను కేయూలో వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్‌కు ఆయన తండ్రి హైదరాబాద్ వాస్తవ్యులు సుందర్‌రావు శనివారం అందజేశారు. ఈ పుస్తకాలను ఫార్మసీ కళాశాల గ్రంథాలయంలో రెఫరెన్స్ కోసం విద్యార్థులు, అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా ఉంచాలని కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రసాద్‌కు వీసీ రమేష్ సూచించారు. ఫార్మసీ డీన్ నర్సింహారెడ్డి, ప్రొఫెసర్లు గాదె సమ్మయ్య, కృష్ణవేణి, అడ్జెంట్ ప్రొఫెసర్ అచ్చయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్లు కిషన్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్న చీఫ్‌విప్

హన్మకొండ: నిరుపేదలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటోందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 19మంది లబ్ధిదారులకు రూ.14.20 లక్షల విలువైన చెక్కులను శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందేందుకు ఆర్థిక స్థోమత లేని పేదలకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులు చెల్లిస్తూ అండగా నిలుస్తోందని వివరించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు చెన్నం మధు, నర్సింగరావు, విజయలక్ష్మి, మానస, నాయకులు సతీష్, కేశవరెడ్డి, సంపత్‌రెడ్డి, సురేందర్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

నీట్‌లో సత్తాచాటిన విద్యార్థినికి చేయూత



శృతికి చెక్కు అందిస్తున్న సీఎండీ గోపాల్‌రావు

హన్మకొండ: నీట్‌లో సత్తాచాటి ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న పేదంటి విద్యార్థినికి తెలంగాణ డిప్లొమా పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ చేయూతనందించి అండగా నిలిచింది. పాలకుర్తి మండలం గూడూరుకు చెందిన చెరిపల్లి శృతి నీట్‌లో మెరిట్ సాధించి వైద్యవిద్య అభ్యసించేందుకు అర్హత సాధించింది. అడ్మిషన్ చెల్లించే కనీస ఆర్థిక స్థోమత ఆ కుటుంబానికి లేదని తెలుసుకున్న తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కం ప్రధాన కార్యదర్శి నార్ల సుబ్రహ్మణ్యేశ్వర్‌రావు, అసోసియేషన్ నాయకులు స్పందించి రూ.50 వేల సహాయాన్ని చెక్కు రూపేనా టీఎస్ ఎన్పీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు చేతుల మీదుగా విద్యార్థి శృతికి అందించారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్, నాయకులు రాజు, జ్యోతిర్మయి, వీరేందర్, మురళీకృష్ణ, రాములు, శ్రీకాంత్, క్రాంతి, ప్రదీప్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కాజీపేట సెంటర్ : ఎన్ఆర్ఐ వంగపాటి రాజశేఖర్ రెడ్డి ఆరెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం రూ.8 వేల విలువైన నోట్‌బుక్స్, జ్యామెట్రీ బాక్సులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రతీ సంవత్సరం ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు అందజేస్తానని హామీ ఇచ్చారు. మండల నోడల్ అధికారి గంప అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న పఠనోత్సవం కార్యక్రమం ద్వారా పిల్లలు ధారాళంగా చదవడంతోపాటు పాఠకులుగా ఎదిగేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని రాజశేఖర్ కోరారు.

ఎరుకల కులస్తులకు న్యాయం చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

వరంగల్: తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎరుకల కులస్తులకు ప్రభుత్వం రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ రామచంద్ర నాయక్, జీసీసీ చైర్మన్ వాలియా నాయక్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 10లక్షల జనాభా కలిగి ఉన్న ఎరుకలు విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందక అభివృద్ధిలో వెనుకబడి ఉన్నారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు దాటినా ఎరుకల సామాజిక వర్గానికి రాజకీయ అవకాశాలు లేకపోవడంతో వారు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వాపోయారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాయపురం సాంబయ్య, పాలకుర్తి భాస్కర్, పాలకుర్తి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై మరిన్ని పరిశోధనలు జరగాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ రమేష్, తదితరులు

కేయూ క్యాంపస్: గిరిజనుల స్థితిగతులపై మరిన్ని పరిశోధనలు జరగాలని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ సూచించారు. కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ చొక్కయ్య రచించిన ఫారెస్ట్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ షెడ్యూల్డ్ ఏరియా – ఇంపాక్ట్ ఆన్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ అనే పుస్తకాన్ని క్యాంపస్‌లోని అకాడమిక్ కమిటీ హాల్‌లో వీసీ రమేష్ శనివారం ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల జీవన విధానం, వారి వ్యవసాయ పద్ధతులు, విద్యా, ఆరోగ్యం, సంక్షేమం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆహార అలవాట్లపై మరికొన్ని పరిశోధనలు జరగాలని కోరారు. పుస్తకావిష్కరణలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి ప్రొఫెసర్ యాదగిరిరావు, ప్రొఫెసర్ చొక్కయ్య, బుగ్గబాబు, ఆర్కిటెక్ట్ కోటి రాంబాబు, డాక్టర్ మంద వీరస్వామి, డాక్టర్ వేణుమాధవ్ పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఒకే దఫాలో ఇళ్ల స్థలాలు



అల్లంతో సమావేశమైన సిక్స్ మెన్ కమిటీ సభ్యులు

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఇళ్ల స్థలాల విషయంపై చర్చించేందుకు సిక్స్ మెన్ కమిటీ సభ్యులు మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో హైదరాబాద్ మీడియా అకాడమీ కార్యాలయంలో శనివారం సమావేశమయ్యారు. బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఫొటో వీడియో జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులతో ఏర్పాటు చేసిన సమావేశాల వివరాలను అల్లం నారాయణకు వివరించారు. రెండు హౌసింగ్ సొసైటీల్లో లేని జర్నలిస్టుల జాబితాను వెంటనే తయారు చేయాలని సిక్స్ మెన్ కమిటీకి ఆయన సూచించారు. విధి విధానాలను ప్రకటించి రెండు మూడు రోజుల్లోనే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల జాబితాను రూపొందించి ప్రభుత్వానికి ఇవ్వాలని కోరారు. మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన వారిలో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్.లెనిన్, సభ్యులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బి.సదయ్య, టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.దయాసాగర్, ఏకశిల హౌసింగ్ సొసైటీ సలహాదారు కే.అనిల్ కుమార్ ఉన్నారు.

సంక్షిప్తంగా

విజన్ ఉన్న నాయకుడు లేకనే వెనుకబాటు

హన్మకొండ: విజన్ ఉన్న నాయకుడు లేకనే అభివృద్ధిలో వరంగల్ వెనుకబడి ఉందని బిట్స్ పిలాని పూర్వ విద్యార్థులు అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని పాపడమ్స్ బ్లూలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఏర్పాటు చేసిన సమ్మేళనంలో వరంగల్ భవిష్యత్‌పై అన్ని కోణాల్లో చర్చించినట్లు తెలిపారు. అనంతరం కాజీపేట వైఎస్సార్ కాలనీలోని గుడిసె వాసులకు ఇళ్ల పరదాలు, పిల్లలకు నోట్ పుస్తకాలు అందించారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలి

కాజీపేట రూరల్: రైల్వే సమస్యలు పరిష్కరించాలని డీఎంఆర్‌కేఎస్ నాయకులు కోరారు. ఈమేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు కాజీపేట డీజిల్‌షెడ్‌కు చెందిన దక్షిణ మధ్య రైల్వే కార్మిక్ సంఘ్ (డీఎంఆర్‌కేఎస్) జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.మోతీలాల్ శనివారం తెలిపారు. డీఎంఆర్‌కేఎస్ జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏపీఎస్.రమేష్‌బాబు, జోనల్ ట్రెజరర్ డి.కృష్ణ, పోతరాజు ఉన్నారు.

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలి

కాశిబుగ్గ: రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి అన్నారు. ఓసిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రెడ్డి కార్పొరేషన్ సాధన కమిటీ నాయకులు కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, రావుల నరసింహారెడ్డి, రెంటాల కేశవరెడ్డి, గంగిడి ప్రభాకర్‌రెడ్డి, నాగవెల్లి కేశవరెడ్డి, చల్ల రఘుపతిరెడ్డి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

నయీంనగర్: రాబోయే సాధారణ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎంపీ, ఎమ్మెల్యేల సీట్ల కేటాయింపులో బీసీలకు 50శాతం టికెట్లు ఇవ్వాలని బీసీ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఏదునూరి రాజమొగిలి డిమాండ్ చేశారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వకుంటే అన్ని జనరల్ స్థానాల్లో బీసీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకుంటామని అన్నారు. తుమ్మల శోభారాణి, ప్రవీణ్‌కుమార్, పూలయ్య, నాయిని కుమార్, జల్లెల కృష్ణమూర్తి, కందగట్ల భవాని ప్రసాద్, వీరన్న, సాయిబాబా పాల్గొన్నారు.

సాయిచంద్ మృతికి కొవ్వొత్తులతో నివాళి

కాజీపేట: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రజా గాయకుడు త్రిపురనేని సాయిచంద్ మృతికి సంతాపంగా కాజీపేట చౌరస్తాలో శనివారం రాత్రి తేజోమయి మాలకుల సంక్షేమ సంఘం కార్యకర్తలు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు మర్యాల కృష్ణ ఆధ్వర్యంలో బాపూజీనగర్ చౌరస్తా నుంచి కాజీపేట అమలవీరుల స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి సాయిచంద్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో బండి విజయ్‌కుమార్, సిరిల్ లారెన్స్, సీహెచ్.కొమ్మాలు, రాంచందర్, కోంద్ర నర్సింగరావు, కె.రాజమౌళి పాల్గొన్నారు.

అభివృద్ధిని పట్టించుకోని ప్రజాప్రతినిధులు

వరంగల్ చౌరస్తా: కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తున్నా వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి వినియోగించుకునే స్థితిలో స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు లేదని బీజేపీ తూర్పు నాయకుడు గంట రవికుమార్ విమర్శించారు. వరంగల్ 28వ డివిజన్ 57, 60వ బూత్‌లకు సంబంధించిన బట్టలబజార్, రామన్నపేట, పిన్నవారివీధిలో శనివారం ప్రచారం చేపట్టారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేరా బూత్ సబ్ సే మజ్బూత్ పేరిట ఇంటింటా, వ్యాపార, వాణిజ్య షాపుల్లో ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు.

అధిక ఫీజులను నియంత్రించాలి

విద్యారణ్యపురి: హనుమకొండ జిల్లాలో ప్రైవేటు విద్యాసంస్థల అధిక ఫీజులను నియంత్రించాలని ఏబీఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు డీఈఓ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు అడ్మిషన్లకు, పుస్తకాలు, యూనిఫాం పేరుతో భారీ మొత్తంలో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్, నాయకులు మధు, పవన్, వినయ్, సాయి, సురేష్, కిరణ్, చంటి సోమేష్ పాల్గొన్నారు.

ఇంటింటికి బీజేపీ పథకాలు

కాజీపేట అర్బన్: ఇంటింటికి బీజేపీ పథకాలను అందజేయడమే మహాజన్ సంపర్క్ అభియాన్ లక్ష్యమని మాజీ ఎంపీటీసీ జలగం రంజిత్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ అధ్యక్షుడు శెన్నబోయిన శివకుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని కడిపికొండలో శనివారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రమేష్, నాయిని కుమార్, చిరంజీవి, కిట్టు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: శని త్రయోదశిని పురస్కరించుకొని మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు రాగిచేడు అభిలాష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నవగ్రహాలకు తైలాభిషేకం, చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి శేషుభారతి, ఆలయ చైర్మన్ దువ్వ నవీన్, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, ధర్మకర్తలు చింతకుంట్ల భూపాల్‌రెడ్డి, బుర్ర సంధ్యారాణి, ఓర్సు రాజు, పెద్ది ప్రభాకర్, భక్తులు అద్దెంకి సురేష్, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ ఆలయంలో పూజలు

హన్మకొండ అర్బన్: హనుమకొండ పద్మాక్షి రోడ్డులోని ప్రసన్నాంజనేయ ఆలయంలో అఖిల భారత హనుమాన్ దీక్ష సేవా సమితి పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామిజీని భక్తులు శనివారం సత్కరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పలు జిల్లాలకు సంబంధించి భక్తులు, 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ దంపతులు, హనుమాన్ దీక్షా సమితి హనుమకొండ అధ్యక్షుడు కృష్ణ, దశరథ్‌కుమార్, కసుకుంట్ల రవికుమార్, తదితరులు ఉన్నారు. అనంతరం అన్నదానం చేశారు.

పశ్చిమ ఎమ్మెల్యేకు అండగా నిలవాలి

కాజీపేట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌కు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు అండగా నిలవాలని సంఘం గౌరవ అధ్యక్షుడు సిరిల్ లారెన్స్ కోరారు. కాజీపేట 63వ డివిజన్ బాపూజీనగర్‌లో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పోగుల జాక్సన్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సభ్యుడు దండె రాజును సన్మానించారు. కార్యక్రమంలో తిప్పారపు మల్లేష్, సీహెచ్.భాస్కర్‌రావు, సురేష్ కుమార్, మొహినొద్దీన్ పాల్గొన్నారు.

పూరి యాత్రకు తరలిన పద్మశాలీలు

కాశిబుగ్గ: వరంగల్ శివనగర్ పద్మశాలి పరపతి సంఘం ఆధ్వర్యంలో సుమారు 400 మంది పద్మశాలి కులస్తులు ఒడిశాలోని పూరి, తదితర ఆలయాల సందర్శన యాత్రకు శనివారం తరలివెళ్లారు.

ఆస్తి గొడవల్లో ఇరువర్గాలపై కేసు నమోదు

కాజీపేట: ఆస్తి పంచి ఇవ్వాలనే విషయంలో ఏర్పడిన గొడవ చిలికిచిలికి గాలివానగా మారడంతో రెండు వర్గాలు ఘర్షణ పడి కొట్టుకున్న ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సీఐ సార్ల రాజు తెలిపారు. కాజీపేట పట్టణానికి చెందిన ఎండీ.నజీమా అనే మహిళ చిన్న కుమారుడు సాదిక్ కొద్దికాలం క్రితం ప్రేమ వివాహం చేసుకుని అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఇటీవల తల్లి వద్దకు వచ్చి ఇల్లును పంచి ఇవ్వాలంటూ చిన్న కుమారుడు.. తల్లితో నిత్యం గొడవ పడుతున్నాడు. ఈ విషయంలో ఇద్దరు కొట్టుకోవడంతో ఇద్దరిపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

బీఎంఆర్ కరాటే అకాడమీ లోగో ఆవిష్కరణ

వరంగల్ స్పోర్ట్స్: బీఎంఆర్ కరాటే డూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, తెలంగాణ లోగోను న్యూశాయంపేటలోని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ నివాసంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ దోహదపడుతుందని అన్నారు.

బొల్లికుంట వాగ్దేవి కళాశాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్



హనుమకొండలోని కేడీసీ వద్ద అభ్యర్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు



గ్రూప్ - 4 పరీక్ష ప్రశాంతం



మడికొండలో దివ్యాంగురాలిని పరీక్ష హాల్‌లోకి తీసుకెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ జయ్‌రాజ్



గ్రూప్ -4 పరీక్ష రాసేందుకు వస్తున్న మహిళా అభ్యర్థులు



తమ హాల్ టికెట్ నంబర్లను సరిచూసుకుంటున్న అభ్యర్థులు



తమ కుటుంబ సభ్యుల వద్ద బ్యాగులు, ఇతర సామగ్రి ఉంచుతున్న అభ్యర్థులు



కాకతీయ యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష రాసేందుకు వచ్చిన అభ్యర్థులు

నగర వ్యాప్తంగా గ్రూప్ -4 పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకుని పరీక్ష రాశారు. ఈమేరకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అభ్యర్థులను తనిఖీ చేసి పరీక్ష హాల్‌లోకి పంపించారు. - సాక్షి నెట్‌వర్క్

నిత్యావసరాల ధరల పెంపుపై నిరసన



మడికొండ: నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయంటూ కాజీపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం రజిని ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ ధరల పెరుగుదలతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తొట్ల రాజుయాదవ్, లింగమూర్తి, మోహన్, వస్కుల శంకర్, రాంపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు వేల్పుల భిక్షపతి, నాయకులు గుర్రం అమర్‌నాథ్, దువ్వ విజయ్, తిరుపతి, రాజు, కొప్పుల నవీన్‌యాదవ్, జిట్ట చంటి, పెనుకుల వినయ్ పాల్గొన్నారు.